# గోపూజా పదము

గోవుకి పూజ చేసేటప్పుడు ఈ క్రింది విధంగా చేస్తారు అని శ్రీ నేదునూరి గంగాధరంగారు తెలియచేస్తున్నారు

నాలుగుపాదాలకు, ఫాలభాగానికి, మెడ చుట్టూ, మూపురమునకు, పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి ధూపదీపములతో ముమ్మారు ప్రదక్షిణ చేసి హారతి ఇస్తూ  ఈ పాట పాడతారు అట.



జయమంగళం । నిత్య శుభమంగళం

జయా । జయమంగళం । మహోత్సవ మంగళం

పాదములు నాల్గిటికి । ఫాలభాగమునందు

పసుపు, కుంకుమ, పూలు । భక్తినుంచి

ధూపహారతులిచ్చి । దూడతో నీ పూజ

మమతతోజేతుము, గో । మాత గైకొనుమా  ॥ జ ॥



మాగంటి వంశీ మోహన్    www.maganti.org    maganti.org@gmail.com

పాలిచ్చి, భువిప్రజల । పాలించు గోమాత
పెరుగు, వెన్నా నేయి । పేర్మినొసగి
పూనికతో కష్టించి । భూములను పండించి
మమ్ము పోషించు, గో । మాతరో , నీకు ॥ జ ॥